www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...    తెలుగు దిన పత్రిక

తెలంగాణ | శుక్రవారం, 02 డిసెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు | సంపుటి - 07, సంచిక-201 | పేజీలు - 4  వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## నల్లగొండ అభివృద్ధి, సంక్షేమానికి 1200 కోట్లు

### ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై మంత్రి కెటీఆర్ సమక్షంలో సమీక్ష






రూ.6వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. సీఎం కేసిఆర్ దూరదృష్టి వల్ల వచ్చిన పల్లె ప్రగతి ట్రాక్టర్ల వల్ల గ్రామ పంచాయతీల ఆదాయం గణనీయంగా పెరిగిందన్న మంత్రి... కొంతమంది కావాలనే కిస్తీలకు కూడా డబ్బులు అడుగుతున్నారన్నారు. రైతు కళ్ళాలు, రైతు వేదికలు కట్టొద్దని కేంద్రం అంటోందని, ఉపాధి హామీ పథకం కింద అత్యంత నాణ్యమైన పనులు చేసింది మన రాష్ట్ర ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

- ఏడాదిలోగా ఉమ్మడి జిల్లా రూపురేఖలు మారుస్తాం
- ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తాం
- 12 సీట్లతో గెలిపించినట్లుగానే పనులు చేసి చూపుతాం
- రూ.1544కోట్లు 12 నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు
- మంత్రులతో కలసి మీడియా సమావేశంలో మంత్రి కెటిఆర్
- మిషన్ భగీరథ కోసం జిల్లాకు రూ.6వేల కోట్ల ఖర్చు

**నల్లగొండ, డిసెంబర్ 1 (సమ సమాజం):** రాష్ట్రంలో అత్యధికంగా రూ.1200 కోట్లు నల్గొండ జిల్లాకే ఇచ్చామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నల్గొండ జిల్లా మునుగోడులోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి సంక్షేమ సమీక్ష సమావేశంలో మంత్రి కేటీఆర్‌తో పాటు, మంత్రులు జగదీష్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు. మిషన్ భగీరథ కోసం కూడా రాష్ట్రంలో అత్యధికంగా నల్గొండ జిల్లాకు దాదాపు రూ.6వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. సీఎం కేసిఆర్ దూరదృష్టి వల్ల వచ్చిన పల్లె ప్రగతి ట్రాక్టర్ల వల్ల గ్రామ పంచాయతీల ఆదాయం గణనీయంగా పెరిగిందన్న మంత్రి... కొంతమంది కావాలనే కిస్తీలకు కూడా డబ్బులు అడుగుతున్నారన్నారు. రైతు కళ్ళాలు, రైతు వేదికలు కట్టొద్దని కేంద్రం

3వ

## నకిలీ సిబిఐ ఆఫీసర్ కేసులో సంచలన విషయాలు

సెటిల్‌మెంట్ల పేరుతో భారీగా నగదు వసూళ్లు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 1 (సమ సమాజం):** తెలంగాణలో ఫాంహౌస్ కేసును మించిన మరో బిగ్‌డీల్ రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఫేక్ సీబీఐ ఆఫీసర్ శ్రీనివాస్ కేసులో సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. సీబీఐలో ఉన్న గ్రానైట్ కేసును మేనేజ్ చేస్తానని.. మంత్రి గంగుల కమలాకర్, గాయత్రి రవితో బిగ్ డీల్


3వ

## ఫామ్‌హౌజ్ కేసులో నిందితులకు ఊరట

### ముగ్గురు నిందితులకు షరతులతో కూడిన బెయిల్

మూడు లక్షల పూజీకత్తు..ఇద్దరు వ్యక్తుల ష్యూరిటీ ఇవ్వాలని ఆదేశం





**హైదరాబాద్, డిసెంబర్ 1 (సమ సమాజం):** ఫాం హౌస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు నిందితులకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రామచంద్ర భారతి, సోమయాజీ, నందకుమార్ లకు షరతులతో కూడిన బెయిల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు నిందితులు రూ.3లక్షల చొప్పున పూచీకత్తుతో పాటు రెండు ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. నిందితులు ప్రతి సోమవారం సిట్ ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. నిందితులంతా పాస్ పోర్టులను సిట్ అధికారులకు అప్పగించడంతో పాటు సాక్ష్యులను ప్రభావితం చేసేలా వ్యవహరించవద్దని షరతు విధించింది. ఎమ్మెల్యే లను

3వ

## భారీగా తరలి వచ్చి క్యూలో నిల్చున్న ఓటర్లు



- గుజరాత్‌లో తొలివిడత పోలింగ్ ప్రారంభం
- తొలిసారి ఓటేస్తున్న వారికి ప్రధాని మోడీ అభినందనలు
- బిజెపి అభ్యర్థిపై దాడిపట్ల పార్టీ నేతల ఆగ్రహం

**గాంధీనగర్, డిసెంబర్ 1 (సమ సమాజం):** గుజరాత్ అసెంబ్లీకి మొదటి విడత పోలింగ్ కొనసాగుతోంది. ప్రశాంత వాతావరణంలో గురువారం పోలింగ్ ప్రారంభమయ్యింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు భారీగా తరలి వచ్చారు. వృద్ధులు కూడా ఓటు వేసేందుకు ఉత్సాహంగా తరలి రావడంతో క్యూలు కట్టారు. యువత కూడా ఓటు హక్కును వినియోగించేందుకు వచ్చారు. కొన్ని పోలింగ్ సెంటర్లలలో ఇప్పటికే ఓటర్లు భారీగా తరలి వచ్చి క్యూలో నిలచున్నారు. కాగా, మొదటిసారి ఓటు వేస్తున్న వారికి ప్రధాని మోడీ శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో

3వ

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3,897 పోస్టుల భర్తీ

పోస్టుల మంజూరుపై మంత్రి హరీష్ రావు హర్షం



**హైదరాబాద్, డిసెంబర్ 1 (సమ సమాజం):** ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3,897 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. వివిధ కేటగిరీల్లో తొమ్మిది వైద్య కళాశాలలు, అనుబంధ హాస్పిటళ్లకు పోస్టులను మంజూరు చేసింది. ఈ మేరకు ఉద్యోగాల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతులు జారీచేసింది. రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం

3వ

## జైల్లో పెడతారా ..పెట్టుకోండి

- మోడీకన్నా ముందే ఇడి వచ్చింది
- లీకులతో తమ ప్రతిష్టను దెబ్బతీసే కుట్ర
- ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమే
- ఎలాంటి కుంభకోణాలతో మాకు సంబంధం లేదు
- ఎన్నికల్లో దెబ్బ తీసేందుకే ఇడి, ఐటీలతో దాడులు
- 8 ఏళ్లలో 9 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చారు
- మోడీ తన పంథాను మార్చుకోవాల్సిందే
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



3వ

## లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదంటే ఎలా ?

అలా అయితే పదిఫోన్లు ఎందుకు ధ్వంసం చేశారు: జీవన్ రెడ్డి



**సిద్దిపేట, డిసెంబర్ 1 (సమ సమాజం):** ఢిల్లీ లిక్కర్ స్కాంతో ఎమ్మెల్సీ కవితకు

3వ

## అయ్యో కవిత జైలుకెళితే.. నాపై పోటీ ఎలా ?

ఎవరు వేటాడి పోటికీ దిగుతారంటూ అర్వింద్ ట్వీట్

**హైదరాబాద్, డిసెంబర్ 1 (సమ సమాజం):** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పేరును ఈడీ ప్రస్తావించడంపై బీజేపీ ఎంపీ అర్వింద్ స్పందించారు. కవిత జైలుకెళ్తే ఎన్నికల్లో తనమీద ఎవరు పోటీచేస్తారని అంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు. అయ్యయ్యో..ఇప్పుడు ఎలెక్షన్లల నా మీద ఎవరు వెంటాడి, వేటాడి నిలవడతరు అని అర్వింద్ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల అ÷-వింద్‌పై కవిత ఘాటుగా విమర్శలు చేశారు. ఎన్నికల్లో వేటాడుతామని, నిజామాబాద్ చౌరస్తాలో చంపుతామని బెదరించారు. దీంతో అర్వింద్ దీనిని దృష్టిలో పెట్టుకని ట్వీట్ చేయడం గమనార్హం. ఇకపోతే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామాలు చోటుచేసు కున్నాయి. లిక్కర్ వ్యాపారి అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ



3వ

## గ్రూప్-4 నోటిఫికేషన్ విడుదల

23 నుంచి జనవరి 12 వరకు దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబర్ 1 (సమ సమాజం):** తెలంగాణ గ్రూప్-4 నోటిఫికేషన్ విడుదలైంది. 9,168 పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 23 నుంచి జనవరి 12 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపింది. జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్, జూనియర్ ఆడిటర్ అండ్ వార్డ్ ఆఫీసర్ తదితర పోస్టులను భర్తీ చేయనున్నది. ఏప్రిల్ లేదా మే నెలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. పూర్తి వివరాలను

3వ

## కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

- కెసిఆర్ పాత కేసులన్నీ తిరగదోడుతాం
- రాష్ట్రాన్ని దోచుకుంటూ అప్పుల పాల్జేశారు
- ప్రజాసంగ్రామ యాత్రలో బండి సంజయ్

**నిర్మల్, డిసెంబర్ 1 (సమ సమాజం):** కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. లిక్కర్, డ్రగ్స్, పత్తాల దందా చేసేటోళ్ల అంతు చూస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగూళు రు డ్రగ్స్ స్కాం కేసును మూయించింది కేసీఆరేనన్న బండి సంజయ్... ఆ కేసును మళ్లీ తిరగదోడాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. కేసీఆర్ పై ఉన్న పాత కేసులన్నీ తిరగదోడాల్సిందేనని పట్టుబట్టారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాల్జేస్తున్నారని



3వ

## నాకేమైనా జరిగితే కెసిఆర్‌దే బాధ్యత

- కెసిఆర్ డైరెక్షన్‌లోనే దాడి జరిగింది
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన వైఎస్ షర్మిల



**హైదరాబాద్, డిసెంబర్ 1 (సమ సమాజం):** సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లో తనపై దాడి జరిగిందని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్‌ను వైఎస్ షర్మిల కలుసుకుని వినతి పత్రం సమర్పించారు. తెలంగాణలో తాజాగా జరిగిన పరిణామాలపై గవర్నర్‌కు షర్మిల ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వేల్లో మా పార్టీకి చాలా ఆదరణ ఉందని తేలింది. అందుకే టీఆర్ఎస్ భయపడుతోంది. కావాలనే శాంతిభద్రతల సమస్యను సృష్టించారు. అందుకే మా పార్టీ కార్యకర్తలను, మా మనుషుల్ని పోలీస్ స్టేషన్లో ఇష్టానుసారం కొట్టారు. అరెస్ట్ చేస్తే తప్ప పాదయాత్ర ఆగదని వాళ్లకు అర్థమైంది. అందుకే నన్ను రిమాండ్‌కు పంపాలని చూశారు. పాదయాత్రను ఆపేందుకు కుట్ర చేశారు. పాదయాత్రను ఆపే ఉద్దేశం లేకపోతే రిమాండ్ ఎందుకు అడిగారు.. ట్రాఫిక్ ఉల్లంఘన కేసులో రిమాండ్‌కు పంపుతారా..? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. కేసీఆర్ ఓ డిక్టేటర్, ఓ దొర మాదిరిగా పాలిస్తున్నారు. నర్సంపేటలో నాపై జరిగిన దాడిని గవర్నర్‌కు వివరించానని

3వ

## తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కిన కెసిఆర్

- మరోమారు అందరూ కలసి ఉద్యమించాల్సిందే
- కవిత లిక్కర్ స్కామ్‌పై విచారణలో తేలుతుంది
- గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ఈటెల రాజేందర్

**హైదరాబాద్, డిసెంబర్ 1 (సమ సమాజం):** అమరవీరులను తెలంగాణ ప్రభుత్వం మరిచిందని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. అమరవీరుల కుటుంబాలకు ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, టీఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని ఈటల రాజేందర్ ఆరోపించారు. తెలంగాణ ఆకాంక్షల సాధనకు మరోమారు సబ్బండ వర్గాలు కలసి ఉద్యమించాల్సి ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన కానిస్టేబుల్ కిష్టయ్య 13వ వర్ధంతి సందర్భంగా గన్‌పార్క్‌లోని అమర వీరుల స్థూపం వద్ద.. ఈటల రాజేందర్ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ చాలదన్నట్లు దోచుకోవటానికి కేసీఆర్ కుటుంబం ఢిల్లీ మీద పడిందని విమర్శించారు. టీఆర్ఎస్ ను మట్టి కరిపించే శక్తి బీజేపీకి మాత్రమే ఉందంటూ పేర్కొన్నారు. కానిస్టేబుల్ కిష్టయ్య



3వ

# సంపాదకీయం

## షర్మిల వ్యవహారంలో బలపడుతున్న అనుమానాలు !

ఎన్నికలకు ఇంచుమించుగా ఓ ఏడాది సమయం ఉంది. దేశ వ్యాప్తంగా అప్పుడే ఎన్నికల వేడి రాజుకుం టోంది. ఇప్పటికే హిమాచల్ ఎన్నికలు ముగిసాయి. ఈ నెల 5తో గుజరాత్ ఎన్నికల ఘట్టం కూడా ముగియ నుంది. తొలిదశ గురువారం ప్రారంభం అయ్యింది. 8న ఓట్ల లెక్కింపు తరవాత హిమాచల్, గుజరాత్‌లల్లో బిజెపి హవా ఉందా లేదా అన్నది తేలనుంది. అయితే ఫలితాలతో సంబంధం లేకుండా బిజెపి అప్పుడే ఎన్నికల వేడిని రాజేసింది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో కేసులతో ఇప్పుడు కలకలం రేపుతోంది. వచ్చే ఏడాది తెలంగాణలో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ క్రమంలో లిక్కర్ కేసులో కవిత పేరుతో ఇప్పుడు టిఆర్ఎస్‌ను డ్యామేజీ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న ఎత్తుగడ కూడా ఉండివుంటుంది. ముఖ్యంగా తెలంగాణలో కేసుల నమోదు..షర్మిల వ్యవహారం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతోంది. ఇంతకాలం సైలెంట్‌గా ఉన్న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పేరు ప్రస్తావనకు రావడం...ఆమె పాత్ర ఉన్నట్లు ఇడి పేర్కొనడంతో ఇప్పుడు వేడి మరిత రాజుకుంది. మరోవైపు తెలంగాణలో టిఆర్ఎస్‌ను దెబ్బ కొట్టేందుకు జగన్ ద్వారా షర్మిలను వదిలారని..బిజెపి వదిలన బాణం షర్మిల అని టిఆర్ఎస్ ఆరోపణలు తీవ్రం చేసింది. మరోవైపు ఇందులో జగన్ స్వార్థం కూడా ఉంది. విడివడ్డ తరవాత జగన్‌కు తెలంగాణలో ఆస్తులు ఉన్నాయి. వాటిని కాపాడుకోవాలంటే..అధికారంలో తన పాత్ర ఉండాలని కోరుకుంటున్నారు. అందుకే షర్మిలను తెలంగాణలో రాజకీయంగా పావుగా దించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. జగన్ ఈ విషయంలో సైలెంట్‌గా పనిచేస్తున్నారనడానికి గతకొంతకాలంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలనే ఉదాహరణగా చూడాలి.రాజకీయాల్లో రకరకాల ఎత్తులు, జిత్తులు ఉంటాయనే విషయం తెలుసు. ఎదురె దురుగా బెదరించి చేసే రాజకీయాలు కొన్నయితే..మౌనంగా ఉండి చేసే రాజకీయాలు మరికొన్ని ఉంటాయి. గతంలో ప్రధాని పివి నరసింహారావు అనేక విషయాల్లో మౌనంగా ఉంటూనే రాజకయిాఆలు నడిపేవారు. అందుకే ఆయనను దగ్గరగా చూసిన వారు అపర చాణుక్యుడు అనేవారు. అలానే ఇప్పుడు ఏపీ సిఎం జగన్.. సైలెంట్‌గా ఉంటూ.. తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తున్నారనే వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో ఆయన సొదరి వైటీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా జరగని విధంగా ఒక పార్టీ అధ్యక్షుడు లేదా అధ్యక్షురాలిని.. కూర్చున్న కారులోనే ఎత్తి పట్టుకుని స్టేషన్ తీసుకువెళ్లారు. ఇక షర్మిల మాతృమూర్తి విజయమ్మ ధర్నా చేశారు. గమ్మగత్తుగా ఆమె ఎపి రాజకీయాలను వదిలి కూతరుతో తెలంగాణలొ దిగారు. ఇదంతా గమనిస్తే జగన్ వ్యూహాత్మకంగా తెలంగాణ రాజకీయాల్లో వేలుపెట్టారని చెప్పుకోవాలి. అయితే ఆయన లోపాయకారిగా వ్యవహారం నడుపు తున్నారు కనుక అందరూ అనుకున్నట్టుగా ఆయన ఎక్కడా స్పందించలేదు. అసలుసిసలు రాజకీయం అంతా అందులోనే కనిపిస్తుంది. తన చెల్లికి తల్లికి ఆయన చేస్తున్న పొలిటికల్ హెల్ప్ కళ్లకు కడుతుంది. అలాగే బిజెపి,కాంగ్రెస్ నేతలు నేరుగా షర్మిల వ్యవహారంలో స్పందించారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగానే స్పందించారు. దీంతో షర్మిల బిజెపి వదిలిన బాణం అన్న విమర్శలు టిఆర్ఎస్ వైపు నుంచి దూసుకుని వచ్చాయి. తాజాగా తెలంగాణలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్య క్షురాలు..సీఎం జగన్ సోదరి షర్మిలకు పెద్దగా రాజకీయవర్గాల నుంచి మద్దతు లభించ లేదు. అదే సమయంలో మహిళల నుంచి కూడా ఎలాంటి సెంటిమెంటు ప్రకటనలు కూడా రాలేదు. మరీ ముఖ్యంగా వైఎస్ అనుచరులు, అభిమానుల నుంచి కూడా మద్దతు లభించలేదు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్‌పై ఆగ్రహం ఉన్నా..షర్మిల విషయంలో ప్రజలు కెసిఆర్ కు మద్దతుగానే ఉంటారని తాజా

రాజకీయ పరిణమాలను బట్టి అర్థం చేఉకోవచ్చు. కేవలం 8 ఏళ్లోనే గతంలో ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి జరిగింది. ఇదే క్రమంలో వైఎస్ హయాంలో జరిగిన దోపిడీ గురించి ప్రజలు మరచి పోలేదు. కడప బ్యాచ్‌లు భూకుంభకోణాలు, అక్రమణలు మరవలేదు. ఇలాంటి సందర్భంలో కెసిఆర్‌ను ఏ మాత్రం వ్యతి రేకించినా వైఎస్ జగన్ బ్యాచ్ మళ్లీ ఇక్కడ తిష్ట వేస్తుందన్న భవనా ఉంది. ఇలా వైఎస్ అనుచరవర్గం, సామాజిక వర్గం నుంచి తనకు మద్దతు దక్కుతుందని ఇప్పటి వరకు వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ ఈ వివాదంతో అయినా బయటకు వచ్చి తనకు సపోర్టు ఇస్తారని షర్మిల ఉహించారు. కానీ చిత్రంగా రెడ్డివర్గం కానీ గతంలో వైఎస్ అనుచరులుగా ఉన్నవారు కానీ ఎవరూ స్పందించలేదు. దీంతో షర్మిల వ్యవహారం అనూహ్యంగా టీకప్పులో తుఫాను మాదిరిగా చల్లారిపోయింది. షర్మిల అనుకున్న మైలేజీ అయితే రాలేదని స్పష్టంగా తెలిసిపోయింది. అయితే ఇంతలోనే బీజేపీ నేతలు అనూహ్యంగా ఈ విషయంపై రియాక్ట్ కావడం గమనార్హం. బీజేపీ కనుసన్నల్లోనే ఆమె పార్టీ పెట్టారని అసలు తెలంగాణతో సంబంధం లేని వ్యక్తి పార్టీ పెట్టడం వెనుక కేంద్ర బీజేపీ నేతల అండదండలు ఉన్నాయని ప్రచారం ఉంది. దీనిపై అనేక చర్చలు కూడా జరుగుతున్నాయి. అయితే ఎలాంటి రాజకీయ లబ్ధి లేకుండా తెలంగాణ ప్రజలను ఉద్ధరిస్తానని పార్టీ పేరుతో వస్తే ప్రజలు నమ్ముతారా అన్నది ప్రజలకు తెలియంది కాదు. పార్టీ పెట్టి కెసిఆర్‌ను తిడుతూ పోతుంటే టిఆర్ఎస్ శ్రేణులు మిన్నకుంటాయని షర్మిల భావించి ఉండరు. ఆమె కూడా రచ్చ కావాలనే కోరుకుని ఉంటారు. ఆమె ఏకంగా ఈ రోజు నాటికి 3500 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. ఆమె పాదయాత్ర కు కోట్లలోనే ఖర్చు అవుతుందని టీఆరెస్ వారు లెక్కలు తీసి మరీ చెబుతున్నారు. తాజాగా టీయారెస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అయితే షర్మిల పాదయాత్రకు రోజుకు ఇరవై లక్షల నుంచి ముప్పయి లక్షల దాకా ఖర్చు అవుతుందని ఘాటైన ఆరోపణలు చేశారు. మరీ ఇంత ఖర్చుకు అయ్యే డబ్బు ఆమెకు ఎక్కడ నుంచి వస్తోందని ఆయన ప్రశ్నించారు. అలాగే పాదయాత్రలో షర్మిలతో పాటు రోజూ నడిచే మహిళలకు మూడు వందల రూపాయలు ఇస్తున్నారు అని కూడా ప్రచారం సాగుతోంది. ఇతంగా ఖర్చు ఎక్కడి నుంచి వస్తుందన్నది కూడా ఆలోచించాల్సిందే. రోజుకు ఇరవై లక్షల వంతున దీన్ని లెక్క వేస్తే కచ్చితంగా ఆ మొత్తం కనీసం ఓ 40 కోట్ల రూపాయలు అవుతుందని అంచనా. ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టి ఆమె పాదయాత్ర చేస్తున్నారు. షర్మిలకు అంత డబ్బు ఎక్కడిది..ఎక్కడి నుంచి అందుతుందో తెలపాలన్న డిమాండ్ వస్తోంది. మొత్తంగా ఇప్పుడు షర్మిల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. అలాగే తెలంగాణలో కేసిఆర్‌కు వ్యతిరేకంగా జగన్, షర్మిల, బిజెపిలు కుట్రలు చేస్తున్నాయని టిఆర్ఎస్ బలంగా నమ్ముతోంది.

పృథ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# నగరంలో ప్రజారవాణా మరింత మెరుగు



రెండోదశ మెట్రోతో ఎయిర్‌పోర్టుకు మరింత చేరువ ● 9న శంకుస్థాపన చేయనున్న సిఎం కెసిఆర్ ● ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం

హైదరాబాద్,డిసెంబర్1(సమ సమాజం): గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహా నగరంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకృషి చేస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రెండో దశ మెట్రో రైలుప్రాజెక్టు పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గురువారం మంత్రులుతలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డిలు మెట్రో ఎండి రెడ్డితో కలిసి మైండ్ స్పేస్ జంక్షన్, రాజేంద్రనగర్ లోని తెలంగాణపోలీసు గ్రౌండ్స్ ప్రాంతాలలో పర్యటించారు. శంకుస్థాపన చేయనున్న మైండ్ స్పేస్ జంక్షన్‌లో శిలాఫలకం పైలాన్ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతం, ట్రాఫిక్ మళ్లింపు అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా బహిరంగ సభ నిర్వహించే పోలీసు గ్రౌండ్స్‌లో సభావేదిక ఏర్పాటు, సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 6,250 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ పనులకు ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మైండ్ స్పేస్ జంక్షన్ లో శంకుస్థాపన అనంతరం పోలీసు గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. ఇది ఎంతో గొప్ప ప్రాజెక్టు అని అయన అన్నారు. రెండో దశ మెట్రో రైలు ప్రాజెక్టు లో భాగంగా ప్రస్తుతం ఉన్న రాయదుర్గం మెట్రో స్టేషన్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు 31 కిలోమీటర్ల మేర నిర్మించ నున్నట్లు తెలిపారు. ఈ రైలు లైన్ నిర్మాణంలో బయోడైవర్సిటీ జంక్షన్, నానక్ రాంగూడ, నార్సింగి, పోలీస్ అకాడమీ, రాజేంద్రనగర్, శంషాబాద్, ఎయిర్ పోర్ట్ కార్గో స్టేషన్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో అనేకమందికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విమాన ప్రయాణీకులకు మరింత సౌకర్యవంతంగా మారుగుతుందనితెలిపారు. ఎయిర్ పోర్ట్ నుండి కారిడార్ లోని రాయదుర్గం మైండ్ స్పేస్,హై టెక్ సిటీ కి కేవలం 20 నిమిషాలలో చేరుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలనే ఆలోచన, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరంలో వందల కోట్ల రూపాయల ఖర్చుతో నూతనంగా అండర్ పాస్ లు, ౧÷÷-లఓల్గ÷వర్ లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. మొదటి దశలో 2017 నవంబర్ 29 న నగరంలో మెట్రో రైలు సేవలను నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. మూడు కారిడార్ లలో కలిపి 63 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అత్యధిక సంఖ్యలో ప్రజలు మెట్రో రైలులోప్రయాణం చేసి ఎంతో ఆదరించారని తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభం నుండి ఇప్పటి వరకు సుమారు 30 కోట్ల మంది వరకు మెట్రో రైలులో ప్రయాణం చేశారని అన్నారు. మంత్రుల వెంట రెండోదశతో కలుపుకొని మొత్తం 94 కిలోమీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. మంత్రుల వెంట చేవెళ్ళ ఒఖ రంజిత్ రెడ్డి, ఓంజఆ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, అరికె పూడి గాంధీ, కాలే యాదయ్య, కలెక్టర్ అమయ్ కుమార్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు ఉన్నారు.

# పల్లెలు బాగుంటేనే మనమంతా బాగుంటాం



నీటి సమస్యను పరిష్కరించిన సిఎం కెసిఆర్

పల్లె నిద్రలో భాగంగా నాగసానిపల్లిలో పర్యటించిన మంత్రి

వనపర్తి,డిసెంబర్1(సమ సమాజం): పల్లెలు బాగుంటేనే ప్రపంచం బాగుంటుంది మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. ప్లలెలు ఒకప్పుడు తాగునీటి కోసం తండ్లాడేవని, మిషన్ భగీరథతో నేడు ఆ సమస్య పూర్తిగా సమసి పోయిందన్నారు. పల్లెనిద్రలో భాగంగా వనపర్తి జిల్లా నాగసానిపల్లిలో గురువారం ఉదయం ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సాగునీటి రాకతో గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. ఒకనాడు వలసెల్లిన కుటుంబాలు వెనక్కి వచ్చాయని చెప్పారు. బీడుభూములు సస్యశ్యామలమయ్యాయని, పంట రాశులతో పల్లెలు కళకళలాడుతున్నాయని తెలిపారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు బాగయ్యాయని, ప్లలెప్రగతితో గ్రామాలు పరిశుభ్రమయ్యాయని చెప్పారు. పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం నిర్మాణంతో పల్లెలకు కొత్త శోభ వచ్చిందని వెల్లడించారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, నీళ్ల ట్యాంక్ కేటాయింపుతో చెత్త సేకరణ, చెట్ల పెంపకానికి ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపు ఫలితంగానే ఇవన్నీ సాధ్యమయ్యాయని తెలిపారు. దేశంలోని మరే రాష్ట్రంలో ఇలాంటి పథకాలు అమలుకావడం లేదని స్పష్టం చేశారు.

## గుజరాతీ అంటే కాంగ్రెస్‌కు భయమెందుకు?



4న ఘటసాల శత జయంతి

శతజయంతి ఉత్సవాల పోస్టర్ విడుదల

విజయనగరం,డిసెంబర్1(సమ సమాజం): ఈ నెల 4న ఘటసాల శత జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఘంటసాల శత జయంతి ఉత్సవాల పోస్టర్‌ను గురువారం స్థానిక ఘంటసాల స్మారక కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు భీష్మారావు నివాసంలో సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భీష్మారావు, అధ్యక్షులు గ్రంథి విష్ణుమూర్తి, కార్యదర్శి మేకా కాశీవిశ్వేశ్వరుడు , కోశాధికారి వైవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 4న ఘటసాల శత జయంతిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత దర్శకులు సాలూరు రాజేశ్వరరావు కుమారుడు సాలూరు వాసుదేవరావుకు స్వర్ణకంకణం బహూకరించనున్నట్లు చెప్పారు. ఆనంద గజపతి కళాక్షేత్రంలో నిర్విరామ సంగీత స్వరార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఇడి పరిధిలోకి మరో 15 సంస్థలు

న్యూఢిల్లీ,డిసెంబర్1(సమ సమాజం): ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీని కేంద్రం మరింత శక్తివంతం చేసింది. మరో 15 సంస్థలను ఈడీ పరిధిలోకితెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. పీఎంఎల్‌ఏ చట్టంలోని 66వ నిబంధనలో కేంద్రం మార్పులు చేసింది. రాష్ట్ర పోలీసు విభాగాలను కూడా ఈడీ పరిధిలోకి తీసుకువచ్చింది. ఈడీ కోరిన ఏ సమాచారాన్నైనా ఇవ్వాల్సిందేనంటూ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. విదేశాంగశాఖ, ఎన్ఐఏతో పాటు 15 కేంద్ర మంత్రిత్వ శాఖలను ఈడీ పరిధిలోకి తీసుకువస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇక ఇడి మరింత బోలపేతం కానుంది. వివిధ రాష్ట్రాల నుంచి సమాచార సేకరణలో ఇక జాప్యం తొలగడంతో పాటు సత్వర సమాచారం అందుబాటులోకి రానుందని అంటున్నారు.

## కులవృత్తులను ఆదరిస్తున్న కెసిఆర్

గోదావరిలో చేపపిల్లలను వదిలిన కొప్పుల

జగిత్యాల,డిసెంబర్1(సమ సమాజం): రాష్ట్రంలో కులవృత్తులు అంతరించకుండా కాపాడేందుకు సీఎం కేసీఆర్ అనేక పథకాలను సబ్సిడీపై అమలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండలం గోదావరిలో రెండు లక్షల చేప పిల్లలను నీటిలో నీటిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు, ఇతర సామాగ్రిని సబ్సిడీ పై అందజేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సొసైటీలను ఏర్పాటు చేసి నూతన భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మీ అన్నా, మీరు కలసి ఎపిలో రాజకీయం చేయండి



## తెలంగాణలో చేస్తే ఊరుకునేది లేదు

## అసలు తెలంగాణను అడ్డుకున్నదే వైఎస్

## షర్మిలపై విమర్శలు గుప్పించిన వినోద్

వరంగల్,డిసెంబర్1(సమ సమాజం): మీరు ఇక్కడ కాదు..వెళ్లి మీ అన్నతో ఎపిలో రాజకీయాలు చేసుకోండని మాజీ ఎంపి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్ కుమార్ అన్నారు. షర్మిల చేస్తున్న విమర్శలపై ఆయన మండిపడ్డారు. నిజానికి తెలంగాణకు అడ్డుపడ్డదే రాజశేఖర్ రెడ్ఇ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తామని చెప్పినప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడ్డుపడ్డాడని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మిల తెలంగాణాలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పెట్టడం విడ్డూరమన్నారు. అమిత్ షాతో మాట్లాడిన తర్వాత తెలంగాణలో ఈ యాత్ర మొదలు పెట్టిందన్న ఆయన... తాము గమనిస్తూనే ఉన్నామని చెప్పారు. షర్మిళ పాదయాత్ర ఆంధ్రాలో చేస్తే ఫలితం వచ్చేదిని వ్యాఖ్యానించారు. మీరు ఇక్కడ పార్టీ పెట్టుకోవడం రాంగ్ ఛాయిస్ అన్న వినోద్ కుమార్... బెటర్ ఛాయిస్ ఏంటంటే... మీరు మీ అన్నా ఇద్దరు ఆంధ్రప్రదేశ్ లో కష్టపడితే ఫలితం ఉంటదని అభిప్రాయం వ్యక్తం చేశారు. షర్మిళ అక్కా అని మర్యాదగా సంభోదిస్తున్నానన్న ఆయన... రాజకీయాల్లో మీరు విమర్శలు చెయ్యండి కానీ మర్యాద తప్పి మాట్లాడడం తప్పని చెప్పారు. దీక్షా దివాస్ సందర్భంగా వరంగల్ లో జీడబ్ల్యూఎంసీ ఆవరణలో దీక్ష దివాస్ స్ఫూర్తి చిహ్నానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి, ప్రజా ప్రతినిధులు నివాళులర్పించారు. వైఎస్ షర్మిల పాదయాత్ర పేరిట తెలంగాణలో గొడవలు సృష్టించే కార్యక్రమం చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ విమర్శించారు. ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డిపై షర్మిల నీచ పదజాలం వాడిందని ఆరోపించారు. తెలంగాణా ఉద్యమంలో కనిపించని బీజేపీ నాయకుడు రాజకీయం కోసం పాదయాత్ర పేరుతో రెచ్చగొడుతున్నాడని కామెంట్ చేశారు.మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి గతంలో తెలంగాణ వస్తే కరెంటు ఉండదని చెప్పారని, ఇప్పుడు ఏం పరిస్థితి ఉందో చూడండని చెప్పారు. షర్మిళ వెనుక బీజేపీ పార్టీ హస్తం ఉందని ప్రజలందరూ గమనిస్తున్నారన్న ఆయన... బండి సంజయ్ పార్లమెంట్ లో నవోదయ విద్యాలయాల గురించి ఎప్పుడైనా మాట్లాడారా... నువ్వు తెలంగాణ బిడ్డవు కాదా అని

# మరింత పక్కాగా ఇంటర్‌నెట్ సేవలు

కష్టమర్ల మెయిల్‌కు ఓటిపి: ఎస్‌బిఐ

ముంబై,డిసెంబర్1(సమ సమాజం): కష్టమర్లకు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు మరింత సురక్షితంగా అందించేందుకు ఎస్బీఐ చర్యలు చేపట్టింది. ఇంటర్నెట్ లావాదేవీలు చేయాలంటే ఇకపై రిజిస్టర్డ్ ఈ మెయిల్ అడ్రస్ కు వచ్చిన ఓటీపీని వాడాల్సి ఉంటుంది. సైబర్ నేరాలను అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్బీఐ అధికారిక ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేసింది. ఇప్పటి వరకు బ్యాంక్ ఖాతాకు లింక్ చేసిన ఫోన్ నెంబర్ కు ఓటీపీ వచ్చేది. దాన్ని ఉపయోగించి ఆన్ లైన్ బ్యాంకింగ్ చేసేవాళ్లు. దీనివల్ల హ్యాకర్లు ఓటీపీని దొంగలించి బ్యాంక్ ఖాతాని ఖాళీ చేసే అవకాశం ఉంది. ఈ - మెయిల్ ఓటీపీ వెరిఫికేషన్ ద్వారా సెక్యూరిటీ పెరుగుతుంది. ఈ సేవలు పొందాలంటే ఇంటర్నెట్ బ్యాంకింగ్ లో ప్రొ÷ల్ ఓపెన్ చేయాలి. అందులో ఉన్న హై సెక్యూరిటీ ఆప్షన్ క్లిక్ చేసి, ఈ -మెయిల్ ఆప్షన్ పై సెలక్ట్ చేసుకోవాలి. దీంతో ఈ మెయిల్ ఓటీపీ వెరిఫికేషన్ ఎనేబుల్ అవుతుంది. అంతేకాకుండా బ్యాంక్ నుంచి అకౌంట్ వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ నెంబర్లు చెప్పమని బ్యాంకుల నుంచి నుంచి ఎలాంటి ఫోన్ కాల్స్ రావు. ఏ వినియోగదారుడు వాటికి రెస్పాండ్ అవ్వాల్సిన పనిలేదు. కాకపోతే ఆన్ లైన్ బ్యాంకింగ్ చేసేటప్పుడు కాస్త అప్రమత్తంగా ఉండాలని మాత్రం ఎస్బీఐ సూచించింది.

# మునుగోడు నియోజకవర్గంలో 100 పడకల దవాఖాన

దండుమల్కాపూర్‌లో టాయ్ పార్క్ ఏర్పాటు

ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్న మంత్రి కెటిఆర్




నల్లగొండ,డిసెంబర్1(సమ సమాజం): ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తెలంగాణ ప్రభుత్వం వరాలు ప్రకటించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై మంత్రి కేటీఆర్‌తో పాటు ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. సమావేశం అనంతరం సమీక్షాలో చర్చించిన అంశాలను మంత్రి కేటీఆర్ మీడియాకు వివరించారు. మునుగోడు నియోజకవర్గంలో 100 పడకల దవాఖాన, దండుమల్కాపూర్‌లో టాయ్ పార్క్ ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మునుగోడులో ఆర్అండ్‌బీ డిపార్ట్‌మెంట్ ద్వారానే రాబోయే ఆరేడు నెలల్లో రూ.100కోట్లతో రహదారుల విస్తరణ చేయబోతున్నాం. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో రూ.170కోట్లు వెచ్చించబోతున్నాం. మున్సిపల్‌శాఖ నేతృత్వంలో చండూరు మున్సిపాలిటీకి రూ.30కోట్లు, చౌటుప్పల్‌కు రూ.80కోట్లు కేటాయిస్తున్నాం. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా రూ.25కోట్లతో రోడ్ల నిర్మాణానికి వెచ్చించబోతున్నం. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా రూ.8కోట్లతో 33/11 ఐదు సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నం’ అని ప్రకటించారు. సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన మేరకు వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారో.. ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి నియోజకవర్గంలో ఎక్కడ అనుకూలమైతే అక్కడ ఆసుపత్రి నెలకొల్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దాంతో పాటు దండుమల్కాపూర్‌లో పారిశ్రామిక పార్కును ఆనుకొని ఈ ప్రాంత 10వేల మంది పిల్లలకు ఉపాధి కల్పించేందుకు టాయ్ పార్క్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఆటవస్తువులు తయారు చేసే కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నాం. త్వరలోనే భూమిపూజ చేస్తాం. చండూరును రెవెన్యూ డివిజన్ చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పారు. త్వరలోనే చండూరు డివిజన్ ఏర్పాటు చేస్తాం. నారాయణపూర్ మండలంలో గిరిజన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయబోతున్నాం. సేవాలాల్ బంజారా భవన్‌ను సంస్థాన్ నారాయణపూర్ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు రూ.కోటి మంజూరు చేసి.. మునుగోడులో అందుబాటులోకి తీసుకువస్తాం. కొత్తగా నాలుగు హ్యాండ్‌లూమ్ క్లస్టర్స్‌ను ఏర్పాటు చేస్తాం. భువనగిరి హెడ్ క్వార్టర్స్‌లో ఒకటి, నారాయణపూర్‌లో ఒకటి, గట్టుప్పల్‌లో ఒకటి, పెరటికల్‌లో ఒకటి చొప్పున ఏర్పాటు చేసి, అందుబాటులోకి తీసుకువస్తాం. నేతన్నలు యార్న్ సబ్సిడీని 40శాతం మొదట కట్టి తర్వాత తీసుకోవాల్సి వస్తుందని, కొంత జాప్యం జరుగుతుందని నేతన్నలు ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చారు. చేనేతలకు ఇచ్చిన మాట ప్రకారం.. దాన్ని సవరించి.. ఉత్తర్వులు ఇస్తాం’ అన్నారు. వచ్చే ఎన్నికల్లోపు కొత్తగా కేటాయించిన నిధులన్నీ ఖర్చు చేయబోతున్నాం. ఇరిగేషన్ విషయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టుల నిర్మాణాలన్నింటిని పూర్తి చేస్తాం. కొత్తగా చెక్‌డ్యామ్ మునుగోడులో ఏర్పాటు చేస్తాం. ప్రజల అవసరాలను తీర్చే బాధ్యత సంపూర్ణంగా తీసుకుంటాం. మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించిన ప్రజానీకానికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని కెటిఆర్ అన్నారు.

# ఫామ్‌హౌజ్ కేసులో నిందితులకు ఊరట



(మొదటి పేజీ తరువాయి) ప్రలోభాలకు గురి చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న రామచంద్ర భారతి, సోమయాజీ, నంద కుమార్ 33 రోజులుగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు.ఈ క్రమంలోనే బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాలు తారుమారు చేసే అవకాశ ముందని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు సుప్రీంకోర్టు ఉత్తర్వులను నిందితుల తరఫు న్యాయవాది హైకోర్టు ముందుంచారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితులకు హైకోర్టు షరతులు విధిస్తూ బెయిల్ మంజూరు చేసింది. గురువారం నిందితుల బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ క్రమంలో ముగ్గురు నిందితులు నందు, సింహయాజీ, రామచంద్ర భారతీలకు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.


# జైల్లో పెడతారా ..పెట్టుకోండి



(మొదటి పేజీ తరువాయి) హైదరాబాద్,డిసెంబర్1(సమ సమాజం): ఏం చేస్తారు..జైల్లో పెడతారు..పెడతారా పెట్టుకోండి...భయపడేది లేదు..ఇడి,ఐటి విచారణకు సంసిద్ధంగా ఉన్నాం. ప్రధాని మోదీ రావడానికి ముందు ఈడీ వచ్చిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మోదీ, ఈడీలకు భయపేడది లేదని స్పష్టం చేశారు. రాజకీయ ఎత్తుగడలో భాగంగానే తమపై కేసులు పెడుతున్నారని చెప్పారు. బీజేపీ చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తన ఇంటి వద్ద మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. 'దేశంలో బీజేపీ పాలన వచ్చి ఎనిమిదేండ్లు పూర్తయ్యాయి. ఈ 8 సంవత్సరాల్లో 9 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చి అధికారంలోకి వచ్చారు. వచ్చే డిసెంబర్‌లో తెలంగాణలో ఎన్నికలు జరుగనున్నాయి. కాబట్టి.. మోదీ వచ్చేముందే రాష్ట్రానికి ఈడీ వచ్చింది. తనపై, మంత్రులు, ఎమ్మెల్యేలపై కేసులు పెట్టారు. మాపై కేసులు రాజకీయ ఎత్తుగడ తప్ప మరోటి కాదు. కెసిఆర్ ప్రభుత్వాన్న అస్థిరపాలు చేయాలన్న కుట్ర దాగి వుందన్నారు. ఏజెన్సీలు వచ్చి ప్రశ్నలు అడిగే సమాధానాలు చెబుతాం. ఎలాంటి విచారణ ఎదుర్కోవడాని కైనా మేం సిద్ధంగా ఉన్నాం. ఈడీ, సీబీఐ, అన్నింటినీ ఎదుర్కొంటాం. మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా.. ఇకనైనా మీ పంథాను మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. కేసులు పెట్టుకోండి, అరెస్టులు చేసుకోండి.. భయపడేది లేదు' అని కవిత అన్నారు. మీడియాకు లీకులిచ్చి తమ ఇమేజ్‌ను దెబ్బతీయలేరని చెప్పారు. ఈడీతో గెలవాలను కుంటే తెలంగాణలో కుదరదన్నారు. అత్యంత చైతన్యం కలిగిన ప్రజలున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ప్రజలు తమ వెంట ఉన్నంతకాలం తమకు ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం స్కామ్ రిమాండ్ రిపోర్టులో కల్వకుంట్ల కవిత పేరును ఇడి అధికారులు చేర్చిన నేపథ్యంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఎలాంటి విచారణ ఎదుర్కోవడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఏజెన్సీలు వచ్చి ప్రశ్నలు అడిగితే సమాధానాలు చెబుతామన్నారు. మోడీకి విజ్ఞప్తి చేస్తున్నాను.. మీ పంథాను మార్చు కోవాలని సూచించారు. కేసులు పెట్టుకోండని, అరెస్ట్ చేసుకోండని, జైల్లో పెట్టుకోండని, భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. వచ్చే డిసెంబర్‌లో తెలంగాణలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో బిజెపి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన మీద మంత్రులు, ఎంఎల్ఎల మీద మోడీ ప్రభుత్వం కేసులు పెట్టిందని దుయ్యబట్టారు. బిజెపిది హీనమైన సంస్కృతి అని ధ్వజమెత్తారు. అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరును చేర్చినట్లుగా ఇడి పేర్కొన విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ స్కాం రిమాండ్ రిపోర్టులో సౌత్ గ్రూప్‌ను శరత్‌రెడ్డి, కవిత, వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నియంత్రించేవారని ఇడి వెల్లడించిన విషయం విదితమే. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తున్నాయి. తాజాగా ఢిల్లీ మద్యం స్కామ్ రిమాండ్ రిపోర్టులో కల్వకుంట్ల కవిత పేరును ఇడి అధికారులు చేర్చారు. అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరును చేర్చినట్లుగా ఇడి పేర్కొంది. మంగళవారం రాత్రి అమిత్ ఆరోరాను ఇడి అధికారులు అరెస్ట్ చేశారు. అలాగే సౌత్ గ్రూప్ సంస్థ వంద కోట్ల రూపాయల ముడుపులను ఆప్‌కు చెల్లించినట్లు తేల్చారు. సౌత్ గ్రూప్‌ను శరత్‌రెడ్డి, కవిత, వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నియంత్రించేవారని ఇడి వెల్లడించింది. ఈ గ్రూపు ద్వారా రూ.వంద కోట్లను విజయ్‌నాయర్‌కు చేర్చినట్లు ఇడి తమ విచారణలో బట్టబయలు చేసింది.ఇడి చేసిన దర్యాప్తులో అమిత్ ఆరోరా వాగ్మూలంలో ఈ విషయాలను స్పష్టంగా ధృవీకరించినట్లు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. 36 మంది రూ.1.38 కోట్లు విలువ చేసే 170 మొబైల్ ఫోన్లను ధ్వంసం చేసినట్లు ఇడి అధికారులు తెలిపారు. వీటిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐదుగురి 33 ఫోన్లను మాయం చేశారన్నారు. ధ్వంసం చేసిన సెల్‌ఫోన్లలో రెండు కవిత నెంబర్లు, పది మొబైల్ ఫోన్‌లు వాడినట్లు ప్రకటించారు. ఆమె వాడిన ఈ ఫోన్లు కనిపించకుండా పూర్తిగా ధ్వంసం చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. కుంభకోణం తో ప్రమేయం ఉన్న భాగస్వాములు, అనుమానితుల ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను ధ్వంసం చేశారని ఇడి అధికారులు గుర్తించారు. సాక్షాధారాలు, ముడుపుల వివరాలున్న డిజిటల్ డేటాను కూడా పూర్తిగా కనిపించకుండా చేశారని ఇడి దర్యాప్తులో తేలింది. వీరి వద్ద నుంచి కేవలం 17 ఫోన్లను మాత్రమే రికవరీ చేసినట్లు కోర్టుకు వివరించారు. ఈ స్కామ్‌లో ఎందరో మద్యం వ్యాపారులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు ఉన్నారని తమ విచారణలో ఇడి అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుల్లో ఢిల్లీ ఎక్సైజ్ శాఖ మంత్రి ఒకరు ఉన్నారని ఇడి ప్రకటించింది.

# కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి) ఆరోపించారు. ట్విట్టర్ టిల్లు.... మిషన్ భగీరథ నీళ్లేవి? అని నిలదీశారు.డబుల్ బెడ్రూం, నిరుద్యోగ భృతి, రుణమాఫీ, దళిత బంధు హామీలేమైనయ్ అని బండి సంజయ్ ప్రశ్నించారు. రోడ్లు, నీళ్లు, కనీస సౌకర్యాల్లేక రాష్ట్రం అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు. హామీలు నెరవేర్చని టీఆర్ఎస్ ను గ్రామగ్రామాన నిలదీయండని చెప్పారు. గ్రామాల అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివేనని తెలిపారు. ఒక్క ఓలా గ్రామానికే రూ.3.89 కోట్లకు పైగా కేంద్రం నిధులిచ్చిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రామాలకు వస్తున్న నిధులన్నీ కేంద్రం నుంచి వస్తున్నవే అని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పేదలకు ఇండ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సీసీ రోడ్లు కేంద్రమే వేయిస్తుందని చెప్పారు. కానీ కేసీఆర్ మాత్రం తాను అభివృద్ధి చేస్తున్నట్లుగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా నిర్మల్ జిల్లా ఓలా గ్రామంలో బండి సంజయ్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ పేదలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగులు బ్జడెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. కేసీఆర్ రూ. 5 లక్షల కోట్ల అప్పు చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తిపై రూ. లక్ష అప్పు ఉందన్నారు. ప్రధాని మోడీని తిట్టడం, శాపనార్థాలు పెట్టడం తప్ప కేసీఆర్ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. తాగునీరు, ఇండ్లు, రోడ్లు ఏ హామీని కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడానికి కేసీఆర్ దగ్గర పైసలు లేవు కానీ... స్థలాలు, విదేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు కేసీఆర్‌కు పైసలు ఉన్నాయని ఆరోపించారు. ఢిల్లీలో లిక్కర్ స్కాంలో కేసీఆర్ బిడ్డ కవిత పైసలు పెట్టిందని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే ఆమెపై ఈడీ కేసు పెట్టిందని చెప్పారు. కేసీఆర్ కుటుంబం దొంగ దందాలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఏమీ చేయని కేసీఆర్ దేశాన్ని ఉద్ధరిస్తడట అని ఎద్దేవా చేశారు.



# నల్లగొండ అభివృద్ధి, సంక్షేమానికి 1200 కోట్లు



(మొదటి పేజీ తరువాయి) అంటోందని, ఉపాధి హామీ పథకం కింద అత్యంత నాణ్యమైన పనులు చేసింది మన రాష్ట్ర ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మనకు కేంద్రం నుంచి రూ.703 కోట్లు రావాల్సి ఉండగా రూ.150 కోట్లు రైతు కళ్ళాలకు ఖర్చు చేశామని అన్ని నిధులు ఆపారని ఆరోపించాకరు. ప్రతి గ్రామానికీ రోడ్ల వసతి ఉండాలన్నది సీఎం కేసిఆర్ ఆదేశమన్న ఎర్రబెల్లి... అన్ని చోట్లా రోడ్లు వేస్తామని చెప్పారు. మన ప్రభుత్వం వచ్చాక మన గ్రామ పంచాయతీలు ఇతర రాష్ట్రాల్లోని పట్టణాలతో పోటీ పడుతున్నాయని మంత్రి జగదీష్ రెడ్డి చెప్పారు. గ్రామాలకు వలసలు తిరిగి వస్తున్నాయన్న మంత్రి... నిజాయితీగా పని చేసిన సర్పంచులు ఆ గ్రామ పంచాయతీకి ఎక్కువ నిధులను పొందుతున్నారన్నారు. కొంతమంది డ్రామాలు చేసి ప్రభుత్వం చేసే మంచి పనులకు మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కేంద్రం మనకు రావలసిన డబ్బులు ఆపి ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం కింద వీళు ృ మంచి పనులు చేస్తున్నారని గుర్తించి కుట్ర పన్ని ఆ పథకాన్ని ఆపే ప్రయత్నం చేస్తోందన్నారు. గతంలో కేంద్రం నుంచి ఒక టీమ్ లో ముగ్గురు అధికారులు వచ్చి చూసేవారని, కానీ ఈసారి 18 టీమ్స్ వచ్చి చూడడం విశేషమని చెప్పారు. అవి కూడా కలెక్టర్ కు సమాచారం ఇవ్వ కుండా నేరుగా గ్రామాలకు వెళ్లి చూస్తున్నారన్నారు. కానీ బీజేపీ నేతలకు ఇవేవీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము రైతు కళ్ళాల కోసం ఖర్చు చేస్తే వాటికి ఖర్చు చేసిన రూ.150 కోట్లు ఆపి మిగిలిన నిధులు ఇవ్వమని అడిగినా ఇవ్వడం లేదని ఆరోపించారు.


## లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదంటే ఎలా ?

(మొదటి పేజీ తరువాయి) సంబంధం లేకుంటే విచారణకు సహకరించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రూ.100 కోట్ల నిధుల మళ్లింపులో ఆమె పాత్ర ఉందని ఈడీ విచారణలో తేలిందని చెప్పారు. స్కాంతో సంబంధం లేనప్పుడు కవిత 10 ఫోన్లు ఎందుకు ధ్వంసం చేసిందని ప్రశ్నించారు. సాక్ష్యాలు తారుమారుచేయడం కూడా నేరమేనని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం ఉంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగదని జీవన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా వచ్చి ఉంటే లక్షల కోట్ల రూపాయలు ఆదా అయ్యేవని అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల్లో రాష్ట్రంపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రశ్నించడం, హక్కుల సాధనలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఏ హోదా లేనప్పుడే మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పుకునే కేసీఆర్.. ఇప్పుడు సీఎం అయ్యుండి తెలంగాణ హక్కుల్ని కాపాడుకోలేకపోవడం ఆయన అసమర్థతకు నిదర్శనమన్నారు. చట్టాలపై అవగాహన ఉన్నవారే చట్టసభల్లో ప్రాతినిధ్య వహించాలని సూచించారు.

# భారీగా తరలి వచ్చి క్యూలో నిల్చున్న ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి) మొత్తం 89 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. మొత్తం 2 కోట్ల 39 లక్షల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 14వేల 382 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 5న రెండో విడత పోలింగ్ జరగనుంది.రో వైపు గుజరాత్ మొదటి విడత పోలింగ్ లో పలువురు నేతలు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ పటేల్ కుటుంబ సభ్యులతో కలిసి నవ్సారి పోలింగ్ సెంటర్ లో ఓటు వేశారు. అలాగే క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, బీజేపీ అభ్యర్థి రివాబా జడేజా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజ్ కోట్ లోని పోలింగ్ సెంటర్ లో ఆమె ఓటు వేశారు. జామ్ నగర్ నియోజకవర్గంలో రివాబా జడేజా పోటీ చేస్తున్నారు. ఇదిలావుంటే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఓటింగ్‌కు బీజేపీ అభ్యర్థిపై దాడి జరిగింది. నవ్‌సారి జిల్లా (వాన్‌స్డా నియోజకవర్గం)లోని వాన్‌స్డా స్థానం నుంచి పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థి పియూష్ పటేల్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో బీజేపీ అభ్యర్థి పీయూష్ పటేల్ తలకు తీవ్రంగా గాయం అయ్యింది. గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలించారు. ఈ దాడిలో పీయూష్‌తో పాటు వచ్చిన 4 నుంచి 5 మంది బీజేపీ కార్యకర్తలు కూడా గాయపడ్డారు. దీంతో పాటు కాన్వాయ్‌లో నడుస్తున్న 3 నుంచి 4 వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. పీయూష్ పటేల్ ఎన్నికల ప్రచారంలో వన్స్డా సీటులోని ఝురి గ్రామంలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అనంత్ పటేల్ మద్దతుదారులు ఈ దాడికి పాల్పడ్డారని బీజేపీ ఆరోపించింది. వాన్‌స్డా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పీయూష్ పటేల్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓటు వేయకముందే కాంగ్రెస్ పూర్తి ప్రణాళికతో ఈ దాడి చేసిందని బీజేపీ చెబుతోంది. దాడి అనంతరం బీజేపీ కార్యకర్తలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వాస్తవానికి, వాన్‌స్డా తాలూకాలోని జారి గ్రామంలో, పియూష్ మరియు కొంతమంది బిజెపి కార్యకర్తలు ప్రయాణిస్తున్న వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ వ్యవహారం ఇప్పుడు వాన్‌స్డా పోలీస్ స్టేషన్‌కు చేరింది. గుజరాత్ ఎన్నికలు ఢిల్లీ రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి.

## గురువుగా పరిచయం చేస్తే సింహయాజీని కలిశా: కోదండరామ్



హైదరాబాద్,డిసెంబర్1(సమ సమాజం): ఫామ్ హౌస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సింహయాజీతో ఉన్న సంబంధాలపై టీజేఎస్ అధ్యక్షుడు కోదండరామ్ స్పష్టత ఇచ్చారు. ఆరు నెలల కిందట తాను కలిసింది వాస్తవమేనని అన్నారు. ఆయనను కలవడంలో ఎలాంటి రాజకీయ కోణం లేదని వివరణ ఇచ్చారు. తిరుపతి నుండి వచ్చిన గురువుగా సింహయాజీని పరిచయం చేశారని చెప్పారు. ఆధ్యాత్మిక గురువుగానే సింహయాజీని కలిశానని కోదండరామ్ స్పష్టం చేశారు.

## నాకేమైనా జరిగితే కెసిఆర్‌దే బాధ్యత



(మొదటి పేజీ తరువాయి) అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో ప్రజాప్రస్థానం పాదయాత్ర సందర్భంగా చోటుచేసుకున్న దాడి, వాహనాలకు నిప్పు పెట్టడంపై ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. ప్రగతి భవన్ వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తుంటే చోటుచేసుకున్న పరిణామాలను వివరించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆమె గవర్నర్ వద్ద ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది. వీటిపై ఓ నివేదికను కూడా అందజేయనున్నట్టుగా వైఎస్సార్‌టీపీ వర్గాలు తెలిపాయి. అనంతరం రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడారు. దాడి జరిగిన సమయంలో ఏం జరిగిందో ఫోటోల ద్వార వివరించాను. కేసీఆర్ కుటుంబం లక్ష కోట్లు దోచుకుందని వైఎస్సార్‌టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. ప్రగతి భవన్‌లో కేంద్ర సంస్థలు రైడ్స్ జరిపితే వేల కోట్లు దొరుకుతాయన్నారు. దేశంలోనే కేసీఆర్‌ది రిచెస్ట్ పొలిటికల్ ఫ్యామిలీ అన్నారు. తనకు, తనవాళ్లకు ఏం జరిగినా కేసీఆర్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు. ఏమిలేని వాళ్లకు వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నర్సంపేట ఘటనపై గవర్నర్ తమిళసైకు షర్మిల ఫిర్యాదు చేశారు.అవినీతిని ప్రశ్నిస్తే రెచ్చగొట్టడం అవుతుందా అని షర్మిల ప్రశ్నించారు. పాదయాత్రలో కేసీఆర్ హామీలపై ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ నాయకులు తాలిబన్ ల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ట్రాఫిక్ వయోలేషన్ కేసులో రిమాండ్ అడగడం ఏంటని నిలదీశారు. డబ్బు సంపాదించేందుకే అధికారాన్ని వాడుతున్నారన్నారు.

# నకిలీ సిబిఐ ఆఫీసర్ కేసులో సంచలన విషయాలు

(మొదటి పేజీ తరువాయి) జరిగినట్లు సమాచారం. ఇందుకోసం ఖమ్మంలో మంత్రి గంగుల కమలాకర్ , గాయత్రి రవితో శ్రీనివాస్ ఖమ్మంలో భేటీ అయినట్లు తెలుస్తోంది. పంజాగుట్టలోని ఓ జువెలరీ షాపులో 25 లక్షల గోల్డ్‌గిఫ్టును తీసుకున్న గాయత్రి రవి, శ్రీనివాస్‌కు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ గెస్ట్‌హౌస్‌లో ఇచ్చినట్లు సమాచారం. గ్రానైట్ కంపెనీ అసోసియేషన్ తరఫున ఈ గిఫ్టు ఇచ్చారని ప్రచారం జరుగుతోంది. ఫేక్ ఐపీఎస్ శ్రీనివాస్‌కేసుకు సంబంధించి సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలే వెలుగులోకి వచ్చాయి. సీనియర్ ఐపీఎస్ ఆఫీసరనంటూ శ్రీనివాస్‌రావు భారీ మోసాలకు తెరలేపాడు. పలువురు ప్రముఖులకు సీబీఐ, ఈడీ కేసులను సెటిల్మెంట్ చేయిస్తానని పెద్దమొత్తంలో వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.విశాఖజిల్లా చిన్నవాల్తేర్ సమీపంలోని కిర్లంపూడికి చెందిన నిందితుడు శ్రీనివాస్‌రావు గత ఐదేళ్లుగా ఢిల్లీలోనే మకాం వేశారు. తమిళనాడు, మధ్యప్రదేశ్ భవన్‌లను అడ్డగా చేసుకొని సెటిల్మెంట్లు దందాకు తెరలేపారు. తెలంగాణ, ఆంధ్రా,తమిళనాడు,కర్నాటక, రాష్ట్రాలకు చెందిన రాజకీయనేతలతో శ్రీనివాస్ టచ్ లో ఉన్నట్లు సమాచారం. వారికి తనకున్న పలుకుబడితో ఢిల్లీలో పనులు చక్కబెట్టి కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనివాస్‌పై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయి.యూసఫ్‌గూడకు చెందిన మేలపాటి చెంచునాయుడును శ్రీనివాస్ మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢిల్లీలో వినయ్‌హోండా కుమారుడికి సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసానికి పాల్పడ్డాడు. ఇక మార్గాన వెంకటేశ్వరరావు, రవికి చెందిన 2వేల వాహణాలను ఢిల్లీలో నో ఎంట్రీ స్థలంలో అనుమతించేలా పోలీసులతో మాట్లాడ్తానని పైసలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తానికి శ్రీనివాస్‌రావు పెద్దమొత్తంలో మోసాలకు పాల్పడట్లు ఆరోపణలు ఉన్నాయి. సీబీఐ అరెస్టు చేసి , విచారణ చేపట్టడంతో మోసపోయిన పలువురు ప్రముఖుల వివరాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణకు చెందిన నేతలను కూడా బురిడీ కొట్టించాడు. శ్రీనివాస్ పైన ఇప్పటికే పలు కేసులు నమోదు అయ్యాయి. ఐపీసీ 419, 420 కింద కేసులు నమోదయ్యాయి. 26వ తేదీన సీబీఐ ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. సీబీఐ సీనియర్ ఆఫీసర్ నంటూ చెప్పి ప్రైవేటు సెటిల్మెంట్లు చేసినట్టు సీబీఐ విచారణలో తేలింది.

## అయ్యో కవిత జైలుకెళితే..నాపై పోటీయా ?

(మొదటి పేజీ తరువాయి) కల్వకుంట్ల కవిత పేరును ఈడీ చేర్చింది. ఆమెతోపాటు అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి, ఏపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహా మొత్తం 36 మంది పేర్లను నమోదుచేసింది. కీలక నిందితుడు విజయ్ నాయర్‌కు సౌత్ గ్రూప్ నుంచి రూ. 100 కోట్లు అందాయని, ఈ గ్రూప్‌ను కవిత, శరత్‌చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి లీడ్ చేశారని వెల్లడించింది. ఆధారాలు దొరక్కుండా 10 మొబైల్ ఫోన్స్‌ను కవిత డ్యామేజ్ చేయడం, మార్చడం వంటి చర్యలకు పాల్పడ్డారని, ఇందులో 6209999999 ఫోన్ నంబర్‌తో మాట్లాడినప్పుడు ఆరు ఫోన్లు, 8985699999 ఫోన్ నంబర్‌తో నాలుగు ఫోన్లు మార్చినట్లు, ధ్వంసం చేసినట్లు ఈడీ పేర్కొంది. గత ఏడాది సెప్టెంబర్ 1 నుంచి ఈ నెల ఆగస్టు వరకు ఈ చర్యలకు పాల్పడ్డట్లు రిపోర్టులో వివరించింది. స్కామ్‌తో సంబంధం ఉన్న 36 మంది నిందితులు,అనుమానితులు 170 ఫోన్లను మార్చారని, తాము కేవలం 17 ఫోన్లను రికవరీ చేయగలిగామని తెలిపింది. మిగతా ఫోన్లను ఆధారాలు దొరకకుండా నిందితులు ధ్వంసం చేశారని, అవి దొరికి ఉంటే ముడుపుల లెక్క ఇంకా ఎక్కువగా ఉండేదని ప్రధానంగా ప్రస్తావించింది. ధ్వంసమైన 153 ఫోన్ల విలువ కోటీ 38 లక్షల వరకు ఉంటుందని వెల్లడించింది.

## గ్రూప్-4 నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రెటరీ అనితా రామచంద్రన్ తెలిపారు. ఇటీవల 9,168 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. గ్రూప్-4లో ముఖ్యంగా మూడు కేటగిరీలకు సంబంధించిన పోస్టులున్నాయి. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 6,859, వార్డు ఆఫీసర్ పోస్టులు 1,862, పంచాయితీరాజ్‌శాఖలో భారీ స్థాయిలో 1,245 పోస్టులు, 429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి. గతంలో గ్రూప్-2లో 663 పోస్టులు గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మరికొన్ని కేటగిరీలకు సంబంధించిన పోస్టులను చేరుస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 3,897 పోస్టుల భర్తీ

(మొదటి పేజీ తరువాయి) ఆసిఫాబాద్, జనగామ, నిర్మల్‌లోని మెడికల్ కాలేజీలు, వాటికి అనుబంధంగా ఉన్న హాస్పిటళ్లకు ఈ పోస్టులను మంజూరు చేసింది. వీటిలో ఒక్కో కాలేజీకి 433 పోస్టులను కేటాయించింది. వైద్య కళాశాలలకు కొత్తగా పోస్టులు మంజూరు చేయడంపట్ల మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆరోగ్య తెలంగాణ దిశగా మరో ముందడుగు పడిందని అన్నారు. అందరికీ సరైన వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మేరకు మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కిన కెసిఆర్



(మొదటి పేజీ తరువాయి) విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఈటల డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. గన్‌పార్క్ వద్ద ఈటెల మాట్లాడుతూ లిక్కర్ స్కామ్‌లో ఉన్నవారికి శిక్ష తప్పదని అన్నారు. స్కామ్‌లో కవిత పాత్ర ఉందో.. లేదో.. దర్యాప్తులో తేలుతుందన్నారు. తెలంగాణ చాలదన్నట్లు.. దోచుకోవడానికి ఢిల్లీపై పడ్డారని విమర్శించారు. బీజేపీ కాదు.. కుట్రలకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ ప్రభుత్వమేనని, టీఆర్ఎస్‌ను మట్టికరిపించే శక్తి బీజేపీకి మాత్రమే ఉందని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈడీ అదుపులో ఉన్న నిందితుడు అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కవిత పేరు ఉండటంతో బీజేపీ సహా పలువురు నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందో లేదో.. దర్యాప్తులో తేలుతుందంటూ పేర్కొన్నారు. ఇక్కడ దోపిడీ సరిపోదు అన్నట్టుగా.. ఢిల్లీకి పోయి లిక్కర్ వ్యాపారం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందో చెప్పాలంటూ ఈటల ప్రశ్నించారు. ఇక్కడ ధరణి పేరిట వేలాది ఎకరాల భూములను చరబట్టి, పేదల భూములను మాయం చేసి వేలకోట్లరూపాయలు సంపాదించారు.. మాలాంటి వారిని ఓటగొట్టడానికి ఆ డబ్బులు ఖర్చు చేయడం వాస్తవం కాదా ? అని పేర్కొన్నారు. 2014 వరకు అటుకులు బుక్కి, ఉపాసముండి ఉద్యమాలు నడిపిన పార్టీ మాది అని కెసిఆర్ చెప్పేవారు.. ఉద్యమ సమయంలో ఉపఎన్నికల్లో తీసుకునే దిక్కు తీసుకోండి.. వేసుకునే దిక్కు వేసుకోండి అనీ చెప్పిన కేసీఆర్.. 2014 తర్వాత వేలకోట్ల రూపాయలు ఉప ఎన్నికలలో ఖర్చుపెట్టి, ఓట్లను కొనుక్కునే స్థాయికి ఎలా వచ్చారు? అంటూ ప్రశ్నించారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్నారు. ఏ పార్టీకి కూడా సొంత హెలికాప్టర్లు, విమానాలు లేవు. విమానాలు కొంటున్నమని చెప్పిన వ్యక్తి ఎవరు? హెలికాప్టర్లు పెట్టుకొని తిరుగుతా అని చెప్పిన వ్యక్తి ఎవరు? అని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నప్పుడు తాతజాగీర్ లాగా ఇక్కడ నుంచి వేలకోట్ల రూపాయలు పంపించి తెలంగాణ ప్రజల సొమ్మును ధారాదత్తం చేస్తుంది ఎవరు? తనపార్టీఅకౌంట్లో అతి తక్కువ కాలంలోనే 870 కోట్ల రూపాయల వైట్ మనీ ఉందని చెప్పింది కేసీఆర్ కాదా? ఉపాసం ఉన్న పార్టీ..అటుకుల బుక్కిన పార్టీకి 8 సంవత్సరాల కాలంలోనే వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో తెలంగాణ ప్రజలందరూ ఆలోచన చేయాలి.. ఎవరికైనా డబ్బులు ఊరికినే ఇస్తారా? అంటూ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రశ్నించారు.




# చలన చిత్రం



## టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్

### రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్

తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న అందాల భామ జాన్వీ కపూర్ తెలుగులోనూ రాబోతోంది. గతంలో ఎన్టీఆర్‌తో నటించాలని ఉందని కూడా ఓ సందర్భంలో చెప్పింది. 'దఢక్' సినిమాతో వెండితెరపైకి రంగ ప్రవేశం చేసింది. 'గుంజన్ సక్సేనా', 'గుడ్ లక్ జెర్రీ' వంటి చిత్రాలతో ప్రేక్షకులను ఫిదా చేసింది. చివరగా 'మిలీ'లో నటించింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలయినప్పటికి ఆమె నటనకు మంచి మార్కులే పడ్డాయి. జాన్వీకి సంబంధించిన ఓ అప్‌డేట్ ఫిలిం నగర్‌లో హల్‌చల్ చేస్తుంది. ఆమె త్వరలోనే టాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ (నటిస్తున్న సంగతి తెలిసిందే. వర్కింగ్ టైటిల్‌గా 'ఆర్‌సీ16' అని వ్యవహరిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఈ చిత్రం పాన్ ఇండియాగా పలు భాషల్లో రూపొందనుంది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ నేపథ్యంలో తెరకెక్కనుంది. ఈ మూవీలో బాలీవుడ్ భామను తీసుకోవాలనే ఆలోచలో మేకర్స్ ఉన్నట్టు సమాచారం అందుతుంది. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ పేరును పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. అయితే, ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుందా లేదా అనేది తెలియాలంటే కొంతకాలం ఆగాల్సిందే. రామ్ చరణ్ ప్రస్తుతం శంకర్ డైరెక్షన్‌లో నటిస్తున్నాడు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ 70శాతానికి పైగా పూర్తయింది. ఇటీవలే ఓ పాటను న్యూజిలాండ్‌లో తెరకెక్కించారు. త్వరలోనే మూవీ టైటిల్‌ను అనౌన్స్ చేయడంతో పాటు రిలీజ్ డేట్‌ను ప్రకటించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు.




## జై భీమ్‌కు సీక్వెల్ నిర్మించే ఆలోచన

### హీరోను కూడా మార్చే యోచన

సూర్య కథనాయకుడిగా టీజే. జ్ఞాన్ వేల్ తెరకెక్కించిన 'జైభీమ్' ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో చెప్పాల్సిన పనిలేదు. ఓటీటీలో రిలీజ్ అయినా ప్రేక్షకులకు రీచ్ అయిన అతి పెద్ద చిత్రంగా నిలిచింది. థియేటర్లో రిలీజ్ అయి సక్సెస్ అయితే ఎంత పేరొస్తుందో? అంతకుమించి ఓటీటీలో సక్సెస్ సాధించింది. న్యాయవాది కె.చంద్రు జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా పలు పురస్కారాలను సైతం దక్కిచుకుంది. తాజాగా ఈ సినిమాకి సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు నిర్మాత రాజశేఖర్ పాండియన్ తెలిపారు. .జై భీమ్ ని ఓ ప్రాంచైజీగా మలచడానికి చర్చలు జరిగాయి. చంద్రు జీవితంలో కొత్తకోణాన్ని రెండవ భాగంలో చూపించడానికి రెడీ అవుతున్నాం. తను అనుకున్న కథని దర్శకుడు పూర్తి స్థాయిలో సిద్దం చేసే పనిలోఉన్నట్లు' తెలిపారు. అయితే ఇందులో సూర్య యాధావిధిగా కొనసాగుతాడా? లేక మరో హీరోని తీసుకుంటారా? అన్నది రివీల్ చేయలేదు. ప్రాంచైజీగా భావించిన నేపథ్యంలో దాన్నినుంచి ఎన్నికథలైనా వచ్చే అవకాశం ఉంది. అందులో ఒకే నటుడ్ని కొనసాగించడం అన్నది చాలా రేర్. ఒక్కో సినిమాలో ఒక్కో నటుడ్ని తీసుకుంటారు. తద్వారా ఆ కథకి ఫ్రెష్ ఫీల్ వస్తుంది. దర్శకులు మారితే ఇబ్బంది తప్ప! ప్రాంచైజీలో హీరోలు మారడం అన్నది పరిపాటే. బాలీవుడ్ లో ఈ తరహా ప్రాంచైజీలు చాలానే ఉన్నాయి. 'ధూమ్' ప్రాంచైజీలో ఒక్కో సినిమాలో ఒక్కో నటుడు నటించాడు. అలాగే దర్శకులు మారారు. మరి జైభీమ్ విషయంలో నిర్మాత పాండియన్ ఆలోచన ఎలా ఉందన్నది తెలియాలి. జైభీమ్ పురుడు పోసుకోవడానికి కారణం రాజశేఖర్ పాండియన్. న్యాయవాది కథను సినిమాగా మలిస్తే బాగుంటుందని భావించింది ఆయనే. పాండియన్ ఐడియానే దర్శకుడు అతను మెచ్చే కథలా సిద్దం చేసాడు. ఇప్పుడా కథని కంటున్యూ చేస్తూ కొత్త కథని సిద్దం చేయిస్తున్నారు. ఆరకంగా నిర్మాతగా పెట్టుబడి పెట్టడమే కాదు..కథలపై తన అవగాహనని చాటుకుంటున్నారు. ప్రస్తుతం పాండియన్ ఇంకా పలు సినిమాలు నిర్మిస్తూ బిజీగా ఉన్నారు.

## హీరోయిన్లలో ఎవరి స్థాయి వారిదే

### ఏ ఒక్కరినో టాప్ స్టార్ అనగలమా




టాలీవుడ్‌లో ఎంతో మంది హీరోయిన్స్ ఉన్నారు. కానీ వారిలో చాలా తక్కువ మంది మాత్రమే రెగ్యులర్ గా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తున్నారు. ఒకొక్క సంవత్సరం ఒకొక్క హీరోయిన్ జోరు కనిపిస్తూ ఉంటుంది. వరుసగా సినిమాలు దక్కించుకుని నిలబడేది మాత్రం అందులో కొందరే. ఈ ఏడాదిలో రష్మిక మందన్నా.. సమంత.. పూజా హెగ్డే తో పాటు మృణాల్ ఠాకూర్ లు మాత్రమే సందడి చేశారు.కీర్తి సురేష్ ఆ మధ్య సర్కారు వారి పాట సినిమా తో వచ్చినా కూడా ఆ తర్వాత పెద్దగా సందడి చేయలేదు. ప్రస్తుతం చేస్తున్న సినిమాలు కూడా ఏమీ లేవు. రష్మిక, పూజా హెగ్డేలు మాత్రమే స్టార్ హీరోలకు కనిపిస్తున్న ఆప్షన్. వారిద్దరుతో పాటు మృణాల్ కూడా మరో ఆప్షన్ గా మారింది. మరో వైపు పెద్ద నిర్మాణ సంస్థలు పెద్ద దర్శకులు లేడీ ఓరియంటెడ్ సినిమాల కోసం సమంత వైపు చూస్తున్నారు.ఈ నలుగురు టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్స్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ జాబితాలో వచ్చే ఏడాదికి మార్పు వచ్చే అవకాశాలు లేకపోలేదు. కానీ ప్రస్తుతానికి మాత్రం ఈ నలుగురిలో టాప్ స్టార్ ఎవరు అంటే మాత్రం ఠక్కున సమాధానం చెప్పే పరిస్థితి లేదు. పారితోషికం పరంగా చూసుకుంటే ఒకరు.. హిట్స్ పరంగా చూసుకుంటే మరొకరు అన్నట్లుగా వీరికి టాప్ ప్లేస్ లు దక్కుతాయి. ఈ నలుగురు హీరోయిన్స్ కూడా కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా తమిళం మరియు హిందీ భాషల్లో కూడా వరుసగా సినిమాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వీరు కాకుండా టాలీవుడ్ టాప్ హీరోలకు జోడీగా దీపిక పదుకునే.. ఆలియా భట్ వంటి బాలీవుడ్ స్టార్స్ కూడా జోడీగా నటిస్తున్నారు. ఒకప్పుడు తెలుగు లో బాలీవుడ్ హీరోయిన్స్ నటించడం అనేది చాలా అరుదుగా జరిగేది. కానీ ఇప్పుడు మాత్రం బాలీవుడ్ హీరోయిన్స్ తెలుగు సినిమాల్లో చాలా కామన్ విషయంగా మారింది. అందుకే ఇక్కడి స్టార్ హీరోయిన్స్ కు బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ స్టార్ హీరోల సినిమాల్లో దక్కడం లేదు. సమంత లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తూ దూసుకు పోయే ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో ఆమె హిందీలో ఎంట్రీ ఇచ్చి వరుసగా సినిమాలు చేయబోతుంది. మృణాల్ ఠాకూర్ కూడా వరుసగా సినిమాలు చేయాలని తెలుగు ఫిల్మ్ మేకర్స్ కోరుకుంటున్నారు. రష్మిక, పూజా హెగ్డేలు తెలుగు లో పలు భారీ చిత్రాల్లో నటిస్తున్నారు. ఎవరికి వారే టాప్ కనుక ఈ హీరోయిన్స్ లో నెం.1 ఈమె అని చెప్పడానికి లేదు.

## సంక్రాంతి బరిలో పలుహీరోల సినిమాలు

### ఎవరు పందెం కోడో చూడాలి



సంక్రాంతి అనగానే బడా సినిమాలకు ఒక మంచి జాక్ పాటు లాంటిది. ఈ ఫెస్టివల్ సీజన్లో ఏమాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా కూడా కలెక్షన్స్ ఊహించని రేంజ్ లో ఉంటాయి. పెట్టిన పెట్టుబడి మొత్తం రెండు మూడు రోజుల్లో వెనక్కి వచ్చేస్తుంది. ఇక తర్వాత వచ్చేదంతా కూడా లాభమే. అందుకే అగ్ర హీరోలు ప్రముఖ నిర్మాతలు దర్శకులు అందరూ కూడా పొంగల్ ఫెస్టివల్ ను వీలైనంతవరకు వాడుకునేందుకు ఆసక్తిని చూపిస్తూ ఉంటారు. పోటీ ఎంత ఉన్నా కూడా సంక్రాంతి అనేది సౌత్ ఇండస్ట్రీకి చాలా ప్రత్యేక మైనది. అయితే 2023 సంక్రాంతి టాలీవుడ్ లోనే కాకుండా కోలీవుడ్‌లో కూడా వందల కోట్ల టర్నోవర్ చూడబోతోంది. ఇక ఈసారి తమిళ్ వర్సెస్ తెలుగు హీరోల మధ్యలో కూడా పోటీ గట్టిగానే నెలకొంది. ముఖ్యంగా తెలుగులో అయితే నందమూరి బాలకృష్ణ వీరసింహారెడ్డి సినిమాతో పాటు వాల్తేరు వీరయ్య కూడా విడుదల కాబోతోంది. దిల్ రాజు వారసుడు సినిమాను కూడా భారీ స్థాయిలోనే విడుదల చేయాలని అనుకుంటున్నాడు.ఇక ఈ సినిమాల రిలీజ్ డేట్స్ దాదాపు ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. ముందుగా జనవరి 12వ తేదీన వీర సింహారెడ్డి సినిమా విడుదలవుతుండగా.. జనవరి 13న వాల్తేరు వీరయ్య రాబోతోంది. విజయ్ వారసుడు సినిమాను వీరాసింహారెడ్డికి పోటీగా జనవరి 12వ తేదీన విడుదల చేసే అవకాశం అయితే ఉంది. ఎందుకంటే ఇప్పటికే ఈ సినిమా తమిళంలో విడుదల తేదీపై అధికారికంగా క్లారిటీ ఇచ్చారు. కాబట్టి తెలుగులో కూడా భారీగానే అదే సమయంలో విడుదల అయ్యే అవకాశం ఉంది. ఇక అజిత్ కుమార్ నటించిన తునివు సినిమా కూడా తమిళంలో పాటు తెలుగులో కూడా విడుదలయ్యే ఛాన్స్ అయితే ఉంది. ఎందుకంటే అజిత్ నటించిన కొన్ని సినిమాలు ఇటీవల కాలంలో బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకున్నాయి. అందుకే బయ్యర్స్ ఆ సినిమాను తెలుగులో కూడా విడుదల చేసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. మరి ఈ సంక్రాంతి బాక్సాఫీస్ ÷ట్లో ఏ హీరో అత్యధిక బాక్సాఫీస్ కలెక్షన్స్ అందుకుంటాడో చూడాలి.




Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in